TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-119 | పేజీలు:-4 | గురువారం 09-04-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

WANTED
రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

## వెనిజులా అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి రెడీ, భాష కూడా ఈజీగా నేర్చుకుంటాను

- అమెరికా అధ్యక్షుడిగా తన పదవీకాలం ముగిసిన తర్వాత, వెనిజులా అధ్యక్ష పదవికి పోటీ చేయడాన్ని పరిశీలిస్తానని ఆయన అన్నారు.



పశ్చిమ ఆసియాలో యుద్ధం క్లైమాక్స్కు చేరుకుంటున్న సమయంలో మిగతా 2లో

## కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ.

- పశ్చిమాసియాలో యుద్ధం మొదలై ఐదు వారాలు గడుస్తున్నా.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ ఆచూకీపై వీడని ఉత్కంఠ కొనసాగుతోంది



పశ్చిమాసియాలో యుద్ధం మొదలై ఐదు వారాలు గడుస్తున్నా.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ ఆచూకీపై వీడని ఉత్కంఠ కొనసాగుతోంది.ఫిబ్రవరి 28వ తేదీన మిగతా 2లో

## యుద్ధంలోకి మమ్మల్ని లాగలేరు

- హార్ముజ్‌ను తెరవడానికి త్వరలో అంతర్జాతీయ సదస్సు
- బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ప్రకటన



లండన్: ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధంలోకి తమను ఎవరూ లాగలేరని బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ తేల్చిచెప్పారు. ఈ యుద్ధంలో తాము పాల్గొనే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. మిగతా 2లో

## హైదరాబాద్ పాతబస్తీలో బెంగాలీలు ఉండలేని పరిస్థితి ఏర్పడింది



- బెంగాల్ ఎన్నికలు దేశద్రోహులు, బీజేపీకి మధ్య యుద్ధం
- హైదరాబాద్ పాతబస్తీలో శాంతిభద్రతలు క్షీణించాయని, అక్కడ బెంగాలీ కుటుంబాలు నివసించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.
- పాతబస్తీకి ఒక రూల్, ఇతర ప్రాంతాలకు మరో రూల్ అమలు చేస్తున్నారా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు.

హైదరాబాద్ పాతబస్తీలో శాంతిభద్రతలు క్షీణించాయని, అక్కడ బెంగాలీ కుటుంబాలు నివసించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. పాతబస్తీకి మిగతా 2లో

## మీ పాలనలో డొల్లతనాన్ని మాత్రమే ఎత్తి చూపా

- 7న త్రివేంద్రం వస్తా... అన్ని విషయాలు గణాంకాలతో మాట్లాడుకుందాం
- కేరళ ముఖ్యమంత్రి విజయన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు లేఖ
- కేరళ సీఎం పినరయి విజయన్ కు రాసిన లేఖపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.
- పినరయి విజయన్ ఎప్పుడు సిద్ధమన్నా తాను చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.
- పినరయి విజయన్‌కి రోల్ మోడల్స్ జ్యోతిబసు, సోమనాథ్ ఛటర్జీలా? లేక నరేంద్ర మోదీ, అమిత్ షానా? అని ప్రశ్నించారు.
- ఆయన నరేంద్ర మోదీని తన రోల్ మోడల్‌గా భావిస్తున్నారని, ఆయన పద్ధతులు కేరళ ప్రజలకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని విమర్శించారు.
- విజయన్ ఓ ముఖ్యమంత్రిలా కాకుండా, మరో నరేంద్ర మోదీ' తరహాలో ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

**విజయన్ మరో మోదీలా వ్యవహరిస్తుండు**

**త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయం: రేవంత్ రెడ్డి**

**మీ డేటా పాతది**

**నేను కేరళ వ్యవస్థలను కించపర్చలేదు..**



కేరళ సీఎం పినరయి విజయన్ కు రాసిన లేఖపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.పినరయి విజయన్ ఎప్పుడు సిద్ధమన్నా తాను చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. ఆయన తిరువనంతపురంలో మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. పినరయి విజయన్‌కి రోల్ మోడల్స్ జ్యోతిబసు, సోమనాథ్ ఛటర్జీలా? లేక నరేంద్ర మోదీ, అమిత్ షానా? అని ప్రశ్నించారు. కానీ, ఆయన నరేంద్ర మోదీని తన రోల్ మోడల్‌గా భావిస్తున్నారని, ఆయన పద్ధతులు కేరళ ప్రజలకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. విజయన్ ఓ ముఖ్యమంత్రిలా కాకుండా, మరో నరేంద్ర మోదీ' తరహాలో ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మిగతా 2లో

## హరీష్ రావు అరెస్ట్ దుర్మార్గం.. రేవంత్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ



- బీఆర్ఎస్ నేత హరీష్ రావుతోపాటు ఇతర నాయకులను అరెస్ట్ చేయడం దుర్మార్గమని.. రేవంత్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు.
- పరిగి పర్యటనకు బయల్దేరిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావును మార్గమధ్యంలో అప్ప జంక్షన్ వద్ద పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు

బీఆర్ఎస్ నేత హరీష్ రావుతోపాటు ఇతర నాయ కులను అరెస్ట్ చేయడం దుర్మార్గమని. మిగతా 2లో

## యువత ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలి


**కాంగ్రెస్ సర్కార్‌వి పిరికిపంద చర్యలు**

- కాంగ్రెస్ సర్కార్‌వి పిరికిపంద చర్యలు అంటూ బీఆర్ఎస్ నేతల అరెస్టుల పై కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.
- పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతుగా వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను అక్రమంగా గృహ నిర్బంధం చేయడం, అరెస్టులు చేయడంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.



కాంగ్రెస్ సర్కార్‌వి పిరికిపంద చర్యలు అంటూ బీఆర్ఎస్ నేతల అరెస్టుల పై కేటీఆర్ మిగతా 2లో

## ఈసారి పాక్ ఎన్ని ముక్కలు అయితదో ఆ దేవుడికే తెలియాలి



బెంగాల్‌పై కన్నేస్తే పాక్ ఎన్ని ముక్కలవుతోందో దేవుడికే తెలియాలి: రాజ్‌నాథ్ సింగ్

భవిష్యత్‌లో భారత్‌తో యుద్ధం వస్తే ఈసారి కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్తాన్ డిఫెన్స్ మినిస్టర్ ఆసిఫ్ ఖవాజా చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

భవిష్యత్‌లో భారత్‌తో యుద్ధం వస్తే ఈసారి కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్తాన్ డిఫెన్స్ మినిస్టర్ ఆసిఫ్ ఖవాజా మిగతా 2లో

## “తెలంగాణ కూతురిగా కేరళ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను”

**“జై తెలంగాణ, జై కేరళ” అంటూ ప్రారంభించారు.**

- ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని విశ్వసించవద్దని, పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ కూటమిని గెలిపించాలంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేరళ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళలో కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేశారని, ఇచ్చిన హామీలు అమలు చేశామని నమ్మించే ప్రయత్నం చేశారని అన్నారు.



ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని విశ్వసించవద్దని, పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ కూటమిని గెలిపించాలంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేరళ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె మిగతా 2లో

## డంప్ యార్డ్ తరలింపునకు కృషి చేస్తా



- హుజూరాబాద్ నియోజకవర్గంలోని వేస్ట్ టు ఎనర్జీ (చెత్త నుండి విద్యుత్) ప్లాంట్ వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినడమే ఎ కాకుండా, సారవంతమైన భూములు కాలుష్య కోరల్లో చిక్కుకుంటాయని..తక్షణమే ఈ డంప్ యార్డ్‌ను తరలించాలని డంప్ యార్డ్ జేఏసీ నాయకులు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు విజ్ఞప్తి చేశారు.
- హుజూరాబాద్, సిర్సపల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనుకుంటున్న ఈ ప్లాంట్ వల్ల భవిష్యత్తులో తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

హుజూరాబాద్ నియోజకవర్గంలోని వేస్ట్ టు ఎనర్జీ (చెత్త నుండి విద్యుత్) ప్లాంట్ వల్ల ప్రజల ఆరోగ్యం మిగతా 2లో

## 'రేవంత్.. మళ్లీ గెలవడం కాదు.. సింగిల్ డిజిటే మీకు'

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు.
- మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందంటూ సీఎం రేవంత్ చేసే వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు హరీష్‌రావు.
- కాంగ్రెస్ మళ్లీ గెలవడం కాదు.. సింగిల్ డిజిట్‌కే పరిమితం అంటూ ఎద్దేవా చేశారు.
- మంగళవారం, ఏప్రిల్ 7వ తేదీ పరిగి పర్యటనకు వెళ్తున్న హరీష్‌రావును పోలీసులు అరెస్ట్ చేసి శంషాబాద్ పీఎస్‌కు తరలించారు.
- హరీష్.'మీరు మళ్లీ గెలవడం కాదు కదా.. ఈసారి సింగిల్ డిజిటే మీకు.
- రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవ్వడం ఖాయం.
- ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా?, పరిగిలో రైతులను పరామర్శించేందుకు వెళ్తుంటే మమ్మల్ని అరెస్టు చేశారు.

**మహిళలను అరెస్ట్ చేయడం ప్రజా పాలనా?**

**దళితుల భూములపై దండయాత్ర ఎందుకు..**

**కచ్చితంగా పరిగి వెళ్లి తీరుతా..**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి హరీష్‌రావు ధ్వజమెత్తారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందంటూ సీఎం రేవంత్ చేసే వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు హరీష్‌రావు.కాంగ్రెస్ మళ్లీ గెలవడం కాదు.. సింగిల్ డిజిట్‌కే పరిమితం అంటూ ఎద్దేవా చేశారు . మంగళవారం, ఏప్రిల్ 7వ తేదీ పరిగి పర్యటనకు వెళ్తున్న హరీష్ రావును మిగతా 2లో

## డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటే లక్ష్యం



- రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటే తమ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ప్రకటించారు.
- జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేస్తామన్నారు.

రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటే తమ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ప్రకటించారు. మిగతా 2లో

## వెనిజులా అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి రెడీ, భాష కూడా ఈజీగా నేర్చుకుంటాను

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వింత ప్రకటన చేసి వార్తల్లో నిలిచారు. తనకు అమెరికాలోనే కాదు అంతకంటే ఎక్కువగా వెనిజులాలో ప్రజాదరణ ఉందని వ్యాఖ్యానించారు.అమెరికా అధ్యక్షుడిగా తన పదవీకాలం ముగిసిన తర్వాత, వెనిజులా అధ్యక్ష పదవికి పోటీ చేయడాన్ని పరిశీలిస్తానని ఆయన అన్నారు.ఒక ప్రెస్ కాన్ఫరెన్స్లో ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వెనిజులాలో ఇప్పటివరకు ఏ నాయకుడికి లేనంత ప్రజాదరణ తాను సాధించగలనని అన్నారు. ఈ ఏడాది జనవరిలో అమెరికా సైనిక చర్య ద్వారా వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోతో పాటు ఆయన భార్య సిలియా ఫ్లోరెస్లను అరెస్టు చేసి న్యూయార్క్ తరలించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసుల విచారణ నిమిత్తం అమెరికాకు తీసుకెళ్లగా ఇక్కడ కొత్త నేత వచ్చి పరిపాలన కొనసాగిస్తున్నారు.'అమెరికాలో పదవీకాలం ముగిసిన తరువాత నేను వెనిజులా వెళ్లాలనుకుంటున్నాను. వెనిజులా అధ్యక్ష పదవికి పోటీ చేస్తే, అక్కడ నాకుఉన్న ప్రజాదరణ ఇప్పటివరకు ఏ వ్యక్తికి లేనంత అని ప్రజలు అంటున్నారు. అమెరికాలో నా బాధ్యతలు పూర్తయిన తర్వాత వెనిజులా వెళ్లాలనుకుంటున్నాను. త్వరలోనే స్పానిష్ ల్యాంగ్వేజ్ నేర్చుకుంటాను. ఎందుకు నాకు ఎక్కువ టైం కూడా పట్టదు. అసలే వేరే భాషలు నేర్చుకోవడంలో నేను దిట్ట. భవిష్యత్తులో వెనిజులాకు వెళ్లి అధ్యక్ష పదవికి పోటీ చేయడంపై ఆలోచిస్తున్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు.ప్రస్తుతం ఎన్నికైన వెనిజులా అధ్యక్షురాలి పాలనతో తాము చాలా సంతోషంగా ఉన్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. జనవరి 3న నికోలస్ మదురో అరెస్టు తర్వాత, ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ ఆపద్ధర్మ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి పరిపాలన కొనసాగిస్తున్నారు. వెనిజులాతో ఘర్షణ కేవలం 45 నిమిషాల్లో ముగిసిందని, అమెరికా అక్కడి నుండి కోట్ల బ్యారెల్ల చమురును పొంది ప్రయోజనం చేకూరినట్లు తెలిపారు.ప్రస్తుతం వెనిజులాలో పరిపాలన బాగుంది. మంచి వ్యక్తులు దేశాన్ని నడిపిస్తున్నారు. దాంతో ఆ ప్రభుత్వంతో మా సంబంధాలు బాగున్నాయి. మేం వారికి భాగస్వాములుగా కొనసాగుతున్నాం. అదే సమయంలో వెనిజులా నుంచి అమెరికా కోట్ల బ్యారెల్ల చమురును తీసుకుంటున్నాం. అది హ్యూస్టన్లో రిఫైన్ అయ్యి వినియోగానికి సైతం సిద్ధంగా ఉందని' అన్నారు.

## కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ.

అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన భీకర వైమానిక దాడుల్లో తన తండ్రి అలీ ఖమేనీ మరణించగా.. అదే దాడిలో తీవ్రంగా గాయపడిన 56 ఏళ్ల మొజ్తబా ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఆయన ఇరాన్ మతపరమైన రాజధానిగా పిలవబడే పవిత్ర నగరం కోమ్లో అత్యంత రహస్యంగా చికిత్స పొందుతున్నట్లు సమాచారం. అలాగే ఆయన ఎలాంటి నిర్ణయాలు కూడా తీసుకోలేని స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది.అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. మొజ్తబా ఖమేనీ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. అమెరికా, ఇజ్రాయెల్ గూఢచారి సంస్థలు సేకరించిన సమాచారం మేరకు.. ఆయన ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిర్ణయాలు తీసుకోలేని స్థితిలో ఉన్నారు. ఆయన కోమాలో ఉన్నారా లేదా తీవ్రమైన శారీరక గాయాలతో బాధ పడుతున్నారా అనే దానిపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. కాళ్లు విరగాయని అలాగే ముఖానికి తీవ్ర గాయాలు అయ్యాయని కొందరు చెబుతుంటే.. ఆయన ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని మరికొన్ని నివేదికలు పేర్కొంటున్నాయి.మార్చి మొదట్లో తన తండ్రి వారసుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మొజ్తబా ఖమేనీ ప్రజల ముందుకు రాలేదు. కనీసం ఆయన గొంతుతో కూడిన ఆడియో రికార్డింగ్ కూడా విడుదల కాలేదు. దీనికి బదులుగా ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ఆయన పేరిట కొన్ని ప్రకటనలను విడుదల చేస్తోంది. సోమవారం రోజు కూడా ఆయన వార్ రూమ్లోకి నడుచుకుంటూ వచ్చి ఇజ్రాయెల్ మ్యాప్ను విశ్లేషిస్తున్నట్లు ఒక వీడియోను విడుదల చేశారు. అయితే అది పూర్తిగా ఏఐతో సృష్టించిన వీడియో అని నిపుణులు తేల్చేశారు. ఇది మొజ్తబా పరిస్థితిపై వస్తున్న అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోంది.

## యుద్ధంలోకి మమ్మల్ని లాగలేరు

హార్మూజ్ జలసంధిని తిరిగి తెరవడమే లక్ష్యంగా దౌత్య, రాజకీయ చర్యలపై చర్చించడానికి ఈ వారంలోనే అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు బుధవారం తెలిపారు. నాటోపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలను కొట్టిపారేశారు. పశ్చిమాసియా యుద్ధం బ్రిటన్ భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని స్టార్మర్ చెప్పారు. ఈ తుఫాను ఎంత తీవ్రమైనదైనా, తట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. నాటో అనేది ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైన సైనిక కూటమి అని తెలిపారు. ఈ కూటమి ఎన్నో దశాబ్దాలుగా తమను కాపాడుతోందని వెల్లడించారు. ఇరాన్పై జరుగుతున్న యుద్ధంతో తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆ యుద్ధాన్ని తాము ప్రారంభించలేదని, అందులోకి అడుగుపెట్టబోమని స్టార్మర్ స్పష్టంచేశారు.

### హైదరాబాద్ పాతబస్తీలో బెంగాలీలు ఉండలేని పరిస్థితి ఏర్పడింది

ఒక రూల్, ఇతర ప్రాంతాలకు మరో రూల్ అమలు చేస్తున్నారా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు.నిన్న రాత్రి పాతబస్తీలోని బెంగాలీ కుటుంబాలతో బండి సంజయ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాతబస్తీలో అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు వెళ్లిన జీహెచ్ఎంసీ అధికారులపై ఎంఐఎం నేతలు దాడి చేసినా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అదే ఇతర ప్రాంతాల్లో బీజేపీ కార్యకర్తలు ఆందోళన చేస్తే లాఠీఛార్జులు, కేసులు పెడుతున్నారని ఆయన గుర్తుచేశారు.'ముఖ్యమంత్రి గారూ.. పాతబస్తీని ఏమైనా మజ్లిస్కు రాసిచ్చారా? ఎంఐఎం నేతలు దాడులు, దౌర్జన్యాలు చేసుకోవడానికి పర్మిషన్ ఇచ్చారా?' అని బండి సంజయ్ నిలదీశారు. ఎంఐఎం గూండాల కారణంగా బెంగాలీలు ఇబ్బందులు పడుతున్నారని, వేల సంఖ్యలో బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు నగరంలోకి అక్రమంగా చొరబడి ఓటర్ కార్డులు కూడా పొందారని ఆరోపించారు. అధికారులపై దాడులు చేసేవారిపై చర్యలు తీసుకోకపోతే పాతబస్తీలో పరిస్థితులు చేయిదాటిపోతాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి మద్దతివ్వాలని అక్కడి బెంగాలీ సమాజాన్ని ఆయన కోరారు బెంగాల్లో జరగబోయే ఎన్నికలు దేశద్రోహులకు, బీజేపీకి మధ్య యుద్ధమని... ఈ యుద్ధంలో బీజేపీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం హైకోర్టు సమీపంలోని శ్రీ మురళీధర్ దేవాలయంలో ఘాన్సీబజార్ బెంగాలీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. బెంగాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వం చొరబాటుదారులకు సహకరిస్తూ వారికి ఓటర్ గుర్తింపు కార్డులను కల్పించి అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

### హరీష్ రావు అరెస్ట్ దుర్మార్గం.. రేవంత్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

రేవంత్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. పరిగి పర్యటనకు బయల్దేరిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావును మార్గమధ్యంలో అప్ప జంక్షన్ వద్ద పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారుఇండస్ట్రియల్ పార్క్ పేరిట భూములు కోల్పోతున్న రైతులను పరామర్శించేందుకు వెళ్తున్న హరీశ్ రావుతోపాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర రెడ్డి తదితరులను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. హరీశ్ రావును వికారాబాద్ జిల్లా పరిగికి చేరకుండా పోలీసులు అడ్డుకోవడం మాత్రమే కాకుండా, అరెస్ట్ చేయడం అత్యంత ఆక్షేపణీయమన్నారు.

## డంప్ యార్డ్ తరలింపునకు కృషి చేస్తా

దెబ్బతినడమే కాకుండా, సారవంతమైన భూములు కాలుష్య కోరల్లో చిక్కుకుంటాయని..తక్షణమే ఈ డంప్ యార్డ్ను తరలించాలని డంప్ యార్డ్ జేఏసీ నాయకులు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయంలో రాష్ట్ర మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. హుజూరాబాద్, సిర్సపల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనుకుంటున్న ఈ ప్లాంట్ వల్ల భవిష్యత్తులో తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ పాలకవర్గం ఇప్పటికే ఈ ప్లాంట్కు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేసిందని మంత్రికి వివరించారు. ఈ ప్రాంత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్లాంట్ను ఇతర ప్రాంతానికి తరలించేలా సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.దీనిపై మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యపై ఇప్పటికే వొడితల ప్రణవ్ తన దృష్టికి తీసుకువచ్చారని ఆయన వెల్లడించారు. త్వరలోనే ముఖ్యమంత్రితో మాట్లాడి, ప్లాంట్ తరలింపునకు అవసరమైన చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు.

## డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటే లక్ష్యం

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, వచ్చే ఎన్నికల్లో బీజేపీదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎ?సను రాష్ట్ర ప్రజలు మరచిపోయారని అన్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకలను సోమవారం రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాంచందర్రావు మాట్లాడుతూ సామాన్య కార్యకర్తలే బలగంగా బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించిందన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్పేయి వంటి మహనీయులు వేసిన పునాదులపై పార్టీ అప్రతిహతంగా దూసుకుపోతోందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో 'వికసిత్ భారత్' నిర్మాణంలో భాగస్వాములు కావాలని పార్టీ కేడర్కు విజ్ఞప్తి చేశారు. కాగా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఫోన్లో రాంచందర్రావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, పార్టీ జాతీయ నాయకుడు మురళీధర్ రావు, శాసనమండలిలో పార్టీ ఫ్లోర్ లీడర్ ఏవీఎన్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ పాల్గొన్నారు.

### బీజేపీలోకి సినీనటి పూజిత

సినీనటి పూజితతో పాటు పలువురు సినీ, టీవీ కళాకారులు బీజేపీలో చేరారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్రావు వారికి కాషాయ కండువా వేసి ఆహ్వానించారు.

# మీ పాలనలో డొల్లతనాన్ని మాత్రమే ఎత్తి చూపా..

పినరయి విజయన్పై ఉన్న అవినీతి కేసుల నుంచి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆయనను రక్షిస్తోందని విమర్శించారు. అందుకే ఎన్ని ఆరోపణలు వచ్చినా ఆయనపై కేంద్ర సంస్థలు చర్యలు తీసుకోవడం లేదని రేవంత్ రెడ్డి కామెంట్ చేశారు. దేశ రాజకీయాల్లో ఇండియా కూటమి భాగస్వాముల మధ్య ఇటువంటి వాగ్వాదం చోటుచేసుకోవడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. కేరళలో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల మధ్య ఉన్న రాజకీయ వైరం ఈ వ్యాఖ్యలతో మరోసారి బహిర్గతమైంది.ఎన్నికలకు ముందు పీపుల్స్ మార్చ్ పేరుతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర పిప్రి నుంచే మొదలయిందని... ఇక్కడి ప్రజలు ఇచ్చిన ధైర్యంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పిప్రిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిపై ఆయన వరాల జల్లు కురిపించారు.గత ప్రభుత్వంలో ప్రతిపక్షాలను నిర్బంధించే సంస్కృతి ఉండేదని, కానీ తమ 'ప్రజాపాలన'లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా వేదికలపై మాట్లాడే అవకాశం కల్పిస్తున్నామని సీఎం తెలిపారు. పార్టీలకు అతీతంగా, తమ ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లో కూడా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. త్వరలోనే ఆదిలాబాద్కు విమానాశ్రయం రాబోతోందని, వీలైతే జూన్ 2వ తేదీన దీనికి శిలాఫలకం వేస్తామని ప్రకటించారు. వేలాది ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామికవాడను ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నామని, దీని ద్వారా స్థానిక యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు.తమ్మిడిహెట్టి నుంచి ప్రాణహిత ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామని, ఇందుకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వేలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో త్వరలోనే యూనివర్సిటీని నిర్మిస్తామని, అలాగే బాసర క్షేత్రాన్ని దేశంలోనే గొప్పగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఇప్పటివరకు రూ. 10 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం వేగంగా కొనసాగుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2027 మార్చి వరకు జిల్లాల సరిహద్దు మార్పులకు అవకాశం లేదని, ఆ తర్వాత జ్యుడీషియల్ కమిషన్ వేసి బోథ్ రెవెన్యూ డివిజన్ వంటి డిమాండ్లను పరిష్కరిస్తామని చెప్పారు.సీఎం రేవంత్రెడ్డి, కేరళ సీఎం విజయన్ మధ్య మాటల యుద్ధం కొనుసాగుతోంది. కేరళ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్ చేసిన వ్యాఖ్యలకు ఎక్స్ వేదికగా విజయన్ ఘాటుగా స్పందించగా, ఆ వ్యాఖ్యలకు దీటుగా బదులిస్తూ రేవంత్ మరింత ఘాటైన లేఖ రాశారు. అను భవజ్ఞులైన రాజకీయ నాయకుడనే గౌరవంతో ఎక్స్ వేదికగా మీ స్పందనను చదివానని, అందులో తప్పుదారి పట్టించే అంశాలతోపాటు ముఖ్యాంశాల్లో లోపాలు కనిపించాయని, రెండు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాల దృష్ట్యా నిజాలను తెలియజేయడం తన బాధ్యతగా భావిస్తూ ఈ లేఖ రాస్తున్నట్టు పేర్కొన్నారు. అన్ని అంశాలపై చర్చించేందుకు ఈనెల 7న త్రివేంద్రంకు వస్తానని, అన్ని విషయాలపై గణాంకాలతో సహా చర్చ జరుపుదామని విజయన్ను ఆహ్వానించారు.

లేఖలో ఏముందంటే...

నేను కేరళ వ్యవస్థలను ఎక్కడా తప్పుపట్టలేదు. మీ ఎల్డీఎఫ్ పాలనలోని లోపాలను మాత్రమే ఎత్తిచూపాను. మీరు నీతిఆయోగ్ ఇచ్చిన ఎస్డీజీ 2023--24 గురించి మాట్లాడారు. కానీ ఆ డేటా పాతది. తెలంగాణను వినాశనం చేసిన బీఆర్ఎస్ పదేళ్ల పాలన చరమాంకంలో ఇచ్చిన గణాంకాలను పట్టుకుని మా ప్రభుత్వం గురించి చెబుతున్నారు. 2023, డిసెంబర్లో ఆ పాలన అయిపోయింది. 2025 తర్వాతి కాలంలో దేశంలోనే సంపూర్ణ అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా కేరళ నిలుస్తుందని మీ పోస్ట్లో చెప్పారు. మరి ఇప్పుడు 2026, ఏప్రిల్ నడుస్తోంది. మీ రాష్ట్రం 100 శాతం అక్షరాస్యత సాధించిందా? కేరళలో పేదరికం తెలంగాణ కంటే తక్కువ స్థాయిలో ఉందన్నది వాస్తవమే. కానీ అది 60 కంటే ఎక్కువ సంవత్సరాల ప్రగతిశీల పాలన ద్వారా సాధ్యమైంది. గల్ఫ్ దేశాల నుంచి వచ్చిన గణనీయ సంపద ద్వారా జరిగింది. 12 ఏళ్ల తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ--బీఆర్ఎస్ ద్వారా వారసత్వంగా పేదరికం వచ్చింది. అయితే, 60 ఏళ్ల తర్వాత మీరెక్కడున్నారు... అధికారంలోకి వచ్చిన 28 నెలల్లో మేమేం సాధించామన్నది ప్రశ్న. కాంగ్రెస్ పార్టీనే బీజేపీకి బీ--టీం అని అసంబద్ధ ఆరోపణ చేశారు. 2020లో జరిగిన కేరళ బంగారం కుంభకోణంలో స్వయంగా మీ ముఖ్య కార్యదర్శిని ఈడీ అరెస్టు చేసింది. కీలక నిందితుడు నేరుగా మీ కార్యాలయ ప్రమేయం గురించి దర్యాప్తు సంస్థలకు చెప్పాడు. ఈ విషయంలో ఈడీ జరిపిన సోదాలు, సీబీఐ విచారణలో ఎక్కడా కేరళ సీఎం కార్యాలయానికి ఉన్న లింకుల గురించి ప్రస్తావనకు రాలేదు. కానీ గాంధీ కుటుంబాన్ని మాత్రం ఢిల్లీ పెద్దలు నిత్యం వేధిస్తున్నారు. ఎవరు ఎవరికి బీ--టీం అనేది కేరళ ప్రజల విజ్ఞతకు వదిలేస్తున్నా. మా రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నాం. బీజేపీ--బీఆర్ఎస్ల వాట్సాప్ అభిప్రాయాలను వల్లించకుండా మేం జీతాలు ఇస్తున్నామో లేదో తెలుసుకునేందుకు ఓ బృందాన్ని పంపి స్వతంత్రంగా విచారించుకోండి. తలసరి ఆదాయంలో మాది దేశంలోనే రెండో స్థానం. దక్షిణాదిలోనే కాదు పెద్ద రాష్ట్రాల్లోనూ మేమే నంబర్వన్. దేశంలో భౌగోళికంగా 3.5 శాతం, జనాభా పరంగా 3 శాతం కూడా లేని తెలంగాణ జీడీపీలో 5 శాతం పాలుపంచుకుంటోంది. మీ రాష్ట్రంలో చురుకైన యువత ఉండటం మీకు అదనపు వనరు. సుమారు 35 లక్షల మంది కేరళీయులు విదేశాల్లో ఉంటున్నారు. ఏటా 1.5 లక్షల కోట్లు వారి ద్వారా వస్తున్నాయని అంచనా. పశ్చిమాసియా భగ్గుమంటున్నా గల్ఫ్ దేశాల్లో ఉన్న మలయాళీల్లో ఒక్కరూ తిరిగి రాష్ట్రానికి రాలేదంటే కారణం మీ రాష్ట్రంలో ఉద్యోగాలు లేకపోవడమే. మీరు ఆరోపించినట్టు బుల్డోజర్లు ఏ పేద కుటుంబాన్నీ నష్టపర్చలేదు. బుల్డోజర్ బాధితులంటూ మీరు ఆరోపణలు చేసిన వారికి డబుల్బెడ్రూం ఇళ్లు, ఆర్థిక సాయం, మార్కెట్విలువ కంటే ఎక్కువ పరిహారం చెల్లించాం. చివరగా మీ పాలన వద్దని,కాంగ్రెస్ మోడల్ను కేరళ ప్రజలు కోరుకుంటున్నారు.రాయలసీమలో ఇప్పటికే 20 వేల చెరువులను నింపామని, అనంతపురంలో భూగర్భ జల మట్టాన్ని 11.25 మీటర్లకు తీసుకువచ్చామని ఆయన వెల్లడించారు. రాయలసీమ రైతాంగానికి మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను 90 శాతం రాయితీతో అందిస్తున్నామని సీఎం తెలిపారు. "మైక్రో ఇరిగేషన్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. రాయలసీమలో 63 శాతం పంటలకు ఈ విధానాన్ని వర్తింపజేశాం. దీనివల్ల ఈ ప్రాంతం హార్టికల్చర్ హబ్గా మారింది.

# 'రేవంత్.. మళ్లీ గెలవడం కాదు.. సింగిల్ డిజిటే మీకు'

పోలీసులు అరెస్ట్ చేసి శంషాబాద్ పీఎస్కు తరలించారు. దీనిలో భాగంగా ఆయన్ను విడుదల చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు హరీష్.'మీరు మళ్లీ గెలవడం కాదు కదా.. ఈసారి సింగిల్ డిజిటే మీకు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ సింగిల్ డిజిట్కే పరిమితం అవ్వడం ఖాయం. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా?, పరిగిలో రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే మమ్మల్ని అరెస్టు చేశారు. రేవంత్ రెడ్డి పాలన.. గడీల పాలన... బేడీల పాలన గుడ్డి పాలన. సాగుకు పనికిరాని భూముల్లో పరిశ్రమలు పెట్టండి.ఎస్సీ ఎస్టీ రైతులు సాగు చేసుకుంటున్నా భూములను ఎందుకు లాక్కుంటున్నారు. మీ పాలన అంతా బోగస్ మాటలు బోగస్ పాలన. రేవంత్ రెడ్డికి మించిన రావణాసురుడు ఎవరైనా ఉన్నారా?, పరిగిలో భూముల లాక్కొని తన అన్న కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. 6 గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు 900 రోజులైనా ఎందుకు పూర్తి చేయలేదు?, వచ్చే ఎన్నికల్లో రాబోయే కేసీఆర్ రాజ్యమే' అని హరీష్ స్పష్టం చేశారుదళితులు, పేద వర్గాల భూములపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు దండయాత్ర చేస్తోందో చెప్పాలని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు.వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణను వ్యతిరేకిస్తున్న బాధితులను పరామర్శించేందుకు వెళుతున్న ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. హరీశ్ రావు నివాసం వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించి, ఆయన బయటకు రాకుండా అన్ని మార్గాలను మూసివేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలైన వికారాబాద్, భువనగిరిలలో ఎక్కడ ఎస్సీ, ఎస్టీ, బీసీల అసైన్డ్ భూములు ఉంటే, అక్కడ ఇండస్ట్రియల్ పార్కులు అంటూ నోటిఫికేషన్లు ఇస్తున్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి భూములను లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది' అని విమర్శించారు.ప్రజాస్వామ్యం, ప్రశ్నించే హక్కు అని మాట్లాడే రేవంత్ రెడ్డి ప్రభుత్వం, శాంతియుతంగా సమావేశం ఏర్పాటు చేసుకున్న కళ్లాపూర్ వద్ద టెంట్లను పీకేయడం, మహిళలను అరెస్టు చేయడం 'ప్రజాపాలన' కాదని, ఇది 'భక్షక పాలన' హరీశ్ రావు ధ్వజమెత్తారు. నాడు ఇందిరమ్మ పంపిణీ చేసిన భూములను, నేటి ఇందిరమ్మ పాలనలో గద్దల్లా వాలి లాక్కోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలన్నీ కేవలం భూముల చుట్టూనే తిరుగుతున్నాయని, మూసీ, హైడ్రా, లగచర్ల నుంచి పరిగి వరకు పేదల ఇళ్లు, భూములపైనే దాడులు చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో పరిశ్రమల కోసం సిద్ధంగా ఉన్న భూములను వదిలేసి, పేదల పొట్ట కొట్టి సాగు భూములను సేకరించడం వెనుక భారీ కుట్ర ఉందని విమర్శించారు. 22ూ నిషేధిత జాబితాను తక్షణమే రివ్యూ చేసి ఎత్తివేయాలని, ఇండస్ట్రియల్ నోటిఫికేషన్ ఉపసంహరించుకుని రైతులకు భూములు తిరిగి ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆపదని ఆయన స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లాకు సీఎం, స్పీకర్ ఉన్నా, అది జిల్లాకు శాపంగా మారిందని, ఎస్సీ, ఎస్టీల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ , ఎస్టీ లకు భూములపై పూర్తి హక్కులు కల్పిస్తామని, ఒకవేళ ప్రాజెక్టుల కోసం భూములను సేకరిస్తే పట్టా భూములతో సమానంగా పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చిందని హరీశ్ రావు గుర్తు చేశారు. కానీ నేడు అందుకు విరుద్ధంగా, ఎకరాకు కోటి రూపాయల విలువ ఉన్న భూమిని కేవలం రూ.10 లక్షలకో, రూ.20 లక్షలకో గుంజుకుంటున్నారని ఆరోపించారు. 'పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ పేరిట రైతులు భూములు కోల్పోతున్నారు. తాము భూములు ఇవ్వలేమని వారు కన్నీరుమున్నీరవుతున్నారని ఫైర్ అయ్యారు. పోలీసులు తనను అడ్డుకోలేరని, ఖచ్చితంగా పరిగి వెళ్లి తీరుతానని హరీశ్ రావు స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ , ఎస్టీ లకు భూములపై పూర్తి హక్కులు కల్పిస్తామని, ఒకవేళ ప్రాజెక్టుల కోసం భూములను సేకరిస్తే పట్టా భూములతో సమానంగా పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చిందని హరీశ్ రావు గుర్తు చేశారు. కానీ నేడు అందుకు విరుద్ధంగా, ఎకరాకు కోటి రూపాయల విలువ ఉన్న భూమిని కేవలం రూ.10 లక్షలకో, రూ.20 లక్షలకో గుంజుకుంటున్నారని ఆరోపించారు. 'పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ పేరిట రైతులు భూములు కోల్పోతున్నారు. తాము భూములు ఇవ్వలేమని వారు కన్నీరుమున్నీరవుతుంటే, అసెంబ్లీ స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి భక్షకుడిలా మారారు' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. పోలీసులు తనను అడ్డుకోలేరని, ఖచ్చితంగా పరిగి వెళ్లి తీరుతానని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ సర్కార్‌వి పిరికిపంద చర్యలు

తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతుగా వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను అక్రమంగా గృహ నిర్బంధం చేయడం, అరెస్టులు చేయడంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ తీరును 'పిరికిపంద చర్య'గా ఆయన అభివర్ణించారు. మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ సహా పలువురు నేతలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు."అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదని. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి ఎన్నో ఆంక్షలను మేం ఎదుర్కొన్నాం. ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతాం" అని కేటీఆర్ స్పష్టం చేశారు. రైతుల ఆవేదనను వినాల్సింది పోయి, వారికి మద్దతుగా వస్తున్న విపక్ష నేతలపై ఆంక్షలు విధించడం ద్వారా ప్రభుత్వం తన బలహీనతను బయటపెట్టుకుంటోందని విమర్శించారు. అక్రమంగా నిర్బంధించిన నేతలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుంచి బలవంతంగా భూములను సేకరించడాన్ని తక్షణమే నిలిపివేయాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని కోరారు. రైతుల అనుమతి లేకుండా, వారిని ఇబ్బందులకు గురి చేస్తూ సాగిస్తున్న ఈ ప్రక్రియను బీఆర్ఎస్ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాల కోసం తాము ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, బాధితులకు అండగా ఉంటామని ఆయన పునరుద్ఘాటించారు. భారతీయ యువత కేవలం ఉద్యోగావకాశాల కోసం చూడొద్దని, పారిశ్రామికవేత్తలుగా మారి ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ఎదగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. అమెరికాలోని ప్రతిష్టాత్మక కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన 'ఫైర్‌సైడ్ చాట్'లో సోమవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) పెను మార్పులు తీసుకురానుందని హెచ్చరించారు. ఈ విప్లవాన్ని తట్టుకోవాలంటే యువత నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. భారతదేశంలో ఉన్న యువ జనాభా ఒక శక్తి అని, అయితే అదే సమయంలో అది ఒక సవాలు అని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే సరైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారుచేయాలని చెప్పారు.

# "తెలంగాణ కూతురిగా కేరళ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను"

ఒక వీడియోను విడుదల చేశారు. "జై తెలంగాణ, జై కేరళ" అంటూ ప్రారంభించారు. "తెలంగాణ కూతురిగా కేరళ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను" అంటూ వీడియోను విడుదల చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళలో కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేశారని, ఇచ్చిన హామీలు అమలు చేశామని నమ్మించే ప్రయత్నం చేశారని అన్నారు. ఎన్నికల సమయంలో వారు ఆరు గ్యారెంటీలు ఇచ్చారని, కానీ కేవలం సగం గ్యారెంటీ 'ఉచిత బస్సు'ను మాత్రమే అమలు చేశారని పేర్కొన్నారు. తాను తెలంగాణ బిడ్డనని, త్వరలో రాజకీయ పార్టీని కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో కేరళ ప్రజలను మోసగిస్తున్నారని ఆరోపించారు. ఆడపడుచులకు నెలకు రూ.2,500, యువతకు ఉద్యోగాలు, రైతులకు బోనస్, పెన్షన్ పెంపు వంటి హామీలు ఇచ్చి కూడా వాటిని అమలు చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారిందని ఆరోపించారు. అవినీతి ద్వారా తెలంగాణ నుంచి వచ్చిన సొమ్మును కాంగ్రెస్ కేరళలో ఖర్చు చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎల్డీఎఫ్కు ఓటు వేయాలని కోరారు.తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరలేపుతూ, ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన వ్యూహాలకు పదును పెడుతున్నారు. అన్ని వర్గాల మద్దతు కూడగట్టే పనిలో భాగంగా, ఈరోజు ఆమె హైదరాబాద్లో బంజారా సామాజిక వర్గ ప్రముఖులతో భేటీ అయ్యారు.రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత... ఆయనతో పాటు పలువురు బంజారా ప్రముఖులతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. తన కొత్త రాజకీయ ప్రయాణానికి మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ఆమె వారిని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మంత్రివర్గంలో బంజారాలకు ప్రాతినిధ్యం లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆ సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయమని ఆమె పేర్కొన్నారు.తమ పార్టీలో బంజారాలకు తగిన ప్రాధాన్యత ఇస్తామని, వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రముఖుల నుంచి సలహాలు, సూచనలు కోరుతున్నామని కవిత అన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలనుకునే బంజారా యువతను, నేతలను తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కవిత పిలుపునిచ్చారు. బంజారా సమాజం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై నిర్ణయం తీసుకునేందుకు రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీనాయక్తోపాటు పలువురు బంజారా ప్రముఖులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భేటీ అయ్యారు. సోమవారం హైదరాబాద్లో డీటీ నాయక్ నివాసంలో ఆమె బంజారా ప్రముఖులను కలిశారు.

## ఈసారి పాక్ ఎన్ని ముక్కలు అయితదో ఆ దేవుడికే తెలియాలి

చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.ఒకవేళ పాకిస్తాన్ బెంగాల్పై కన్నేస్తే ఈ సారి దాయాది దేశం ఎన్ని ముక్కలు అయితదో ఆ దేవుడికే తెలియాలని మాస్ వార్నింగ్ ఇచ్చారు. గతంలో కూడా ఇలాంటి అహంకారపూరిత వ్యాఖ్యలతోనే ఆ దేశం రెండు ముక్కలైందని పాకిస్తాన్ కు గతాన్ని గుర్తు చేశారు.మంగళవారం (ఏప్రిల్ 7) రాజ్నాథ్ సింగ్ నేషనల్ మీడియాతో మాట్లాడుతూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా వ్యాఖ్యలపై రెస్పాండ్ అయ్యారు. 'పాకిస్తాన్ రక్షణ మంత్రి అంత రెచ్చగొట్టే ప్రకటన చేసి ఉండకూడదు. 55 ఏళ్ల క్రితం పాకిస్తాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు దాని పర్యవసానాలను అనుభవించారు. వాళ్లు ఇప్పుడు బెంగాల్పై కన్నేస్తే ఈసారి పాకిస్తాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో దేవుడికే తెలియాలి' అని రాజ్?నాథ్ సింగ్ హెచ్చరించారు.భారత్ ఈసారి పాకిస్తాన్పై ఏదైనా దుస్సాహసానికి ఒడిగడితే తమ ప్రతిస్పందన సరిహద్దుల వరకే పరిమితం కాదని.. ఇండియా లోపలికి చొచ్చుకెళ్లి మరీ అటాక్స్ చేస్తామని పాక్ మినిస్టర్ ఆసిఫ్ ఖవాజా ప్రగల్భాలు పలికారు. ఇండియా ఏదైనా దుందుడుకు చర్యలకు పాల్పడితే ఈసారి తమ టారట్గెట్ కోల్‌కతా అవుతుందని.. భారతీయుల ఇళ్లలోకి చొరబడి చంపేస్తామని బలుపు కూతలు కూశాడు. పాక్ మంత్రి వ్యాఖ్యలను లక్ష్యంగా చేసుకుని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు.కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాక్ మంత్రి బహిరంగంగా హెచ్చరిస్తుంటే ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని దీదీ ప్రశ్నించారు. పాకిస్తాన్ మంత్రి వ్యాఖ్యలపై స్పందించే ధైర్యం ప్రధాని మోదీకి లేదని హాట్ కామెంట్ చేశారు. బెంగాల్ ఎన్నికలకు ముందే పహల్గామ్ తరహా దాడికి బ్లూప్రింట్ సిద్ధంగా ఉందా అని సంచలన వ్యాఖ్యలు చేశారు. బెంగాల్ను లక్ష్యంగా చేసుకోవడం సులభం కాబట్టే మోదీ సైలెంట్?గా ఉన్నారని ఆరోపించారు. ఎవరైనా బెంగాల్ ప్రజలను లక్ష్యంగా చేసుకుంటే, బెంగాల్ ఢిల్లీని లక్ష్యంగా చేసుకుంటుందని కీలక వ్యాఖ్యలు చేశారు.దకోల్‌కతాపై దాడి చేస్తామన్న పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటుగా స్పందించారు. ఇలాంటి రెచ్చగొట్టే ప్రకటనలను ఆయన చేయకుండా ఉండాల్సిందని, బెంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలుగా విడిపోతుందో భగవంతుడికే తెలియాలని అన్నారు.'పాకిస్థాన్ రక్షణ మంత్రి అలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు ఇవ్వకుండా ఉండాల్సింది. 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్ రెండు ముక్కలైనప్పుడు ఆ పరిణామాలను వాళ్లు చవిచూశారు. ఈసారి కనుక బెంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ భగవంతుడికే తెలియాలి' అని రాజ్‌నాథ్ చురకలు వేశారు.భారత్ భవిష్యత్తులో ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా కోల్‌కతాపై దాడి చేస్తామని ఖవాజా ఆసిఫ్ గత శనివారంనాడు నోరుపారేసుకున్నారు. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్ర మమతా బెనర్జీ, ఎంపీ అభిషేక్ బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలకు దిగింది. కోల్‌కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించినా ఖవాజా ఆసిఫ్ ప్రకటనలను ఖండించే ధైర్యం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షాకు లేకుండా పోయిందని అభిషేక్ బెనర్జీ విమర్శించారు. ఒక ఔన్సు ధైర్యం ఉన్నా కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్, ఇండియన్ ఆర్మీకి పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి పట్టుకునేందుకు స్వేచ్ఛనివ్వాలని అన్నారు. మోదీ, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ సాహసం ఉందా? అని ప్రశ్నించారు. మమతా బెనర్జీ సైతం కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. భారత్ స్పందన తీవ్రంగా ఉంటుందని ఆయన ఎందుకు హెచ్చరించలేకపోతున్నారు? అని నిలదీశారు. ప్రధాని రాజీనామాకు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ తాజాగా స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, ఏప్రిల్ 8:** బుధవారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల ప్రకటించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ త్వరలో ప్రకటించబోయే డివిజన్ కమిటీలపై వారు చర్చించారు, నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై తీసుకోవలసిన అంశాలపై మహేష్ కుమార్ గౌడ్ పలు సలహాలు సూచనలు చేశారు... అదేవిధంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా కృషి చేయాలని కోరినట్లు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ తెలిపారు...

## ఈరోజు మనం ఏర్పాటు చేస్తున్న ప్రతి చలివేంద్రం

ఒక కుటుంబానికి ఆశ,ఒక ప్రయాణికుడికి ఉపశమనం,ఒక సమాజానికి గౌరవం తీసుకొస్తుందని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్..







**నిజం న్యూస్ శేర్లింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 8:** "ప్రజల దాహం తీర్చేందుకు మరియు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నల్లగండ్ల డివిజన్ నాయకులు మల్లికార్జున్ యాదవ్ (దయాకర్) ఆధ్వర్యంలో గుల్మొహర్ పార్క్ కాలనీ నందు ఏర్పాటు చేసిన చల్లని తాగునీరు (చలివేంద్రాన్ని) శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులతో కలిసి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:** "ఈ తీవ్ర గ్రీష్మ కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అనేది నిజమైన మానవ సేవ అని,దాహంతో అలమటించే వారికి చల్లని నీళ్లు అందించడం కంటే గొప్ప దానం లేదు అని,మనం చేసే చిన్న సహాయం కూడా ఎవరికో పెద్ద ఆశగా మారుతుందని,అందుకే ప్రతి ఒక్కరూ చలివేంద్రం ఏర్పాటు చేసి,సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఖాసిం సర్,నాయకులు పులిపాటి శ్రీనివాస్,డి రాజు,పాండురంగారావు,శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కట్ల శేఖర్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,మల్లేష్ ముదిరాజ్,శివ గౌడ్,యాదగిరి,లక్ష్మణ్,జగదీష్,భాస్కర్ చారి,జయసాయి,రమేష్ యాదవ్,సతీష్ చారి,శ్రీ కృష్ణ అధ్యక్షులు ఆదిత్య ముదిరాజ్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివనంద రెడ్డి,భరత్,సాయి,మూర్తి,మహిళలు రామేశ్వరమ్మ,రాధ,జయ రెడ్డి,రజిత రెడ్డి,లక్ష్మి,సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో భాగంగా అల్లాపూర్ డివిజన్లో పర్యటించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్: బండి రమేష్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 8:** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని పేద ప్రజల పక్షాన నిలబడుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. బుధవారం అయన స్థానిక నాయకులతో కలిసి అల్లాపూర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రజలు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. మైసమ్మ చెరువు పరిసర ప్రభుత్వాలను ఆయన పరిశీలించారు. మైసమ్మ చెరువు పూడ్చి కబ్జా చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువు పూడ్చివేతకు కారకులైన వారితోనే తిరిగి అక్కడ పోసిన మట్టిని తరలించేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .గత పాలకుల హయాంలో చాలా వరకు చెరువులు కనుమరుగయ్యాయని తిరిగి వాటిని పునరుద్ధరించేందుకు హైడ్రాధికారులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. చెరువులో గుర్రపు డెక్కను తొలగించి దోమల సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. బస్తీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని దీన్ని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని నిధులకు ఎలాంటి లోటు లేదని రమేష్ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, విటల్ రెడ్డి ,బర్కత్ అలీ ,జమీర్ ,మస్తాన్ రెడ్డి , వాజిద్ పాషా, సఫీ ,మున్నూర్ ,దినేష్ ,సుధా, గంధము రాజు, లక్ష్మణ్ ,ఇమ్రాన్ , సోను, సఫీ , మొయినుద్దీన్, సుంకన్న ,కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పై నిత్యం పోరాడేది సిపిఐ పార్టీ

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 8:** ఇంటింటికి సిపిఐ కార్యక్రమం సందర్భంగా నాలుగవ రోజు జగతగిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్ లో ఇంటింటికి తిరిగి సిపిఐ చేసిన పోరాటాలను తెలుపుతూ ప్రజలకు కరపత్రాలను పంచడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మైసమ్మ నగర్,అంజయ్య నగర్లో మంచి నీటి కోసం సిపిఐ ఆధ్వర్యంలో నే బోర్ వెయ్యించి నీటిని సరఫరా చేసి నీటి ఇబ్బందిని తీర్చింది సిపిఐ పార్టీ అని అన్నారు. అన్ని విధుల్లో విధి దీపాలను,రోడ్లను వెయ్యించామని అన్నారు. పాత ప్రజలందరికి నేటికీ సిపిఐ పార్టీ అంటే అభిమానమని,ఏ పార్టీలో ఉన్నపటికీ గూడు ను కల్పించిన చరిత్ర సిపిఐ పార్టీదని స్థానిక ప్రజలు తమ అభిప్రాయాలను తెలుపుతూ,సిపిఐ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని అలాంటి పార్టీ అధికారంలోకి వస్తే చూడాలని ఉందని తెలపడం సిపిఐ నాయకులకు స్ఫూర్తి కల్గిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అభిప్రాయాలను,సమస్యలను నెరవేర్చడానికి సిపిఐ కార్యకర్తలు కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, సహాయ కార్యదర్శి హరినాథ్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్,బాబు,సిపిఐ నాయకులు నర్సింహారెడ్డి,మల్లేశ్వ,మహేందర్,వెంకటేష్,సహదేవ రెడ్డి, కీర్తి, కొండయ్య,నర్సయ్య,వీరాస్వామి,రాజు,సామెల్,యాదగిరి,కృష్ణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ముంచుకొస్తున్న కరవు.. 2027 వరకు గడ్డుకాలమే!




**ఏప్రిల్ 8 నిజం న్యూస్:** పసిఫిక్ సముద్రం వేడెక్కుతోంది. రాబోయేది మామూలు ఎల్ నినో కాదు.ఏకంగా 'సూపర్ ఎల్ నినో' అని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల 2027 వరకు ప్రపంచవ్యాప్తంగా ఎండలు మండిపోతాయి.ఇండియాలో వర్షాలు కురవక సాగు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది. దక్షిణ అమెరికాలో భారీ వరదలు, ఆసియాలో కరవు వచ్చే అవకాశం కనిపిస్తోంది. వాతావరణం అల్లకల్లోలంగా మారనుంది. దీనికి ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## సైబరాబాద్ పోలీస్ సహకార సంస్థ యొక్క వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించిన సైబరాబాద్ సీపీ




**నిజం న్యూస్ సైబరాబాద్, ఏప్రిల్ 8:** సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మూడవ సర్వసభ్య సమావేశం బుధవారం కమిషనరేట్ ఆడిటోరియం లో సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ప్రెసిడెంట్ సైబరాబాద్ సీపీ డా. ఎమ్.రమేష్, అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో సెక్రటరీ ఎస్ బీ ఏడీసీపీ ఎస్. రవికుమార్ స్వాగతోపన్యాసం ఇస్తూ ఇట్టి సొసైటీ 1951 వ సంవత్సరం లో హైదరాబాద్ రూరల్ జిల్లా నందు ఏర్పాటు చేసారని, 10 రూపాయలతో మొదలుకొని దినదినాభివృద్ధి చెందుతూ ఇప్పుడు 100 కోట్ల టర్నోవర్ కు చేరినది అని తెలిపారు. ఉపాధ్యక్షులు అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ మాట్లాడుతూ, గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ కార్యకలాపాలు మరియు సభ్యుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలను వివరించారు. ఈ కాలంలో 681 మంది సభ్యులకు 8.5 శాతం వడ్డీతో రూ. 43,09,25,000 రుణాలను అందించామని తెలిపారు. అలాగే చనిపోయిన ఆరుగురు సభ్యుల కుటుంబాలకు అంత్యక్రియల ఖర్చుల కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశామని, 93 మంది సభ్యులకు చెందిన 105 మంది పిల్లలకు రూ. 9.65 లక్షల స్కాలర్‌షిప్‌లు ఇచ్చామని పేర్కొన్నారు. వీటితో పాటు మరణించిన నలుగురు సభ్యులకు సంబంధించిన రూ. 9,87,864 రుణాన్ని పూర్తిగా మాఫీ చేసినట్లు ఆమె వెల్లడించారు. సిపిసిసిఎస్ అధ్యక్షులు, సైబరాబాద్ సీపీ డా. ఎమ్.రమేష్ మాట్లాడుతూ సైబరాబాద్ పోలీస్ సిబ్బంది వారి కుటుంబాల సంక్షేమానికి పోలీసుశాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సిపిసిసిఎస్ (జూజుూ) పనితీరును ప్రశంసిస్తూ, రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా ఈ సంస్థ అత్యంత పారదర్శకంగా, దిగ్విజయంగా నడుస్తోందని కొనియాడారు. సభ్యుల పొదుపు మరియు ఆర్థిక భద్రత విషయంలో సంస్థ తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని పేర్కొన్నారు. సొసైటీకి వచ్చిన ఇన్కమ్ టాక్స్ నోటీసుల విషయంలో ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకుంటామని, ఆ సమస్యను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కోశాధికారి జి. మల్లేష్ ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ 13 శాతం డివిడెండ్ ప్రకటించి తీర్మానాలను ప్రవేశపెట్టగా, కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ నుండి టి. రమాదేవి గారు హాజరై సంస్థ కార్యకలాపాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, సైబరాబాద్ సీఏఆర్ హెడ్క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ట్రాఫిక్ డీసీపీ -1 రంజన్ రతన్ కుమార్ మరియు వివిధ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు కృషి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, **ఏప్రిల్ 8 నిజం న్యూస్:** అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం,షెడ్యూల్డ్ కులముల సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహిస్తున్న పాఠశాల,వసతి గృహాన్ని సందర్శించి తరగతి గదులు,విద్యార్థుల గదులు,వంటశాల,భోజనశాల,పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులు చేపట్టిందని,విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం,శుద్ధమైన త్రాగునీరు అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు.విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం మండలంలోని



దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకోవాలని,ఆ దిశగా అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు.నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం



చేసుకొని,ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం,త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని,గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.వేసవి అయినందున త్రాగునీటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలింపు ఇతర రాష్ట్రాలకు సరఫరా ప్రజల వద్ద 12 రూపాయలకు కొనుగోలు దళారులకు 24 రూపాయలకు అమ్మకం



నిజం న్యూస్ ..హైదరాబాద్ ప్రతినిధి ..ప్రత్యేక కథనం.. ఏప్రిల్ 8: తెలంగాణలో మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో జరుగుతుంది .ప్రభుత్వం రేషన్ కార్డు అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసినప్పటికీ రేషన్ బియ్యం ఇతర రాష్ట్రాలకు సరఫరా కొనసాగుతుంది. గతంలో రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ అక్రమంగా ఇతర రాష్ట్రాలకు పంపిణీ జరగగా ఇప్పుడు సన్న బియ్యం ప్రభుత్వం ఇస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారుల కనుసన్నల్లో పక్కదారి పడుతుంది. పౌరసరఫరాల శాఖ అధికారులు కనుసన్నల్లో ఈ దందా నడుస్తుంది. హైదరాబాదు



కేంద్రంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సిద్దిపేట, కర్ణాటక ,ఇతర రాష్ట్రాలకు సున్న బియ్యం అక్రమంగా తరలిస్తున్నారు అధికారుల కనుసన్నాల్లో జరుగుతున్నప్పటికీ అధికారులు ఇలాంటి చర్యలు లేకుండా పోయింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ముఖ్యంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్పొరేషన్ పరిధిలో జిల్లాలో అధికారులకు మూడు పువ్వులు ఆరు కాయలు అనే విరాజిల్లుతుంది. కనీసం కానరాణి లేదని అధికారులు సైతం రేషన్ బియ్యం వాహనాల సైతం కూడా పట్టించుకోని కోకుండా స్థానికులు చూసి చూడనట్టు ఉన్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డుదారులు పంపిణీ చేసే బియ్యం తీసుకోకుండా మిగిలిపోయిన బియ్యాన్ని గోదాములో మిగులు బియ్యం ఇతర రాష్ట్రాలకు రాత్రిపూట పంపిణీ చేస్తున్న అధికారులు సైతం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. సన్న బియ్యం ప్రభుత్వం బియ్యం పంపిణీ చేసినప్పటికీ 12 రూపాయలకు కొనుగోలు చేసి 24 రూపాయలకు ఇతర రాష్ట్రాలకు విక్రయిస్తున్నారు. పేదవాడి కోసం ప్రభుత్వం చేస్తున్న రేషన్ వ్యవస్థలో ఇంకా లోపం కనబడుతూనే ఉంది అక్రమంగా ఇతర రాష్ట్రాలకు రేషన్ బియ్యం అక్రమంగా సరఫరా జరుగుతూనే ఉన్న హైదరాబాదు నగరంగా ఇంకా కొనసాగుతూనే ఉంది సివిల్ సప్లై ,టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు చేసి బియ్యాన్ని పంపిణీ సీజ్ చేసినప్పటికీ యధావిధిగా రేషన్ బియ్యం ఇతర రాష్ట్రాలకు పంపిణీ జరుగుతుంది. రాజకీయ ప్రతినిధులు అండదండలతో అధికారుల అండదండలతో ఇతర రాష్ట్రాలకు అక్రమంగా బియ్యం పంపిణీ జరుగుతోంది .ప్రభుత్వం ఎన్ని ప్రకటన చేసినప్పటికీ ఆపలేని స్థితిలో సామాన్య పేద ప్రజలు తినడానికి సైతం అమ్మడానికి కూడా రోజువారీగా ఇదంతా కొనసాగుతూనే ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకొని పేదవాడి రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం తరపున కొనసాగించాలని పేద ప్రజలు సామాన్యమైన ప్రజానీకం వేడుకుంటున్నారు ఇప్పటికైనా ఈ రేషన్ దందాను ఆపాలని సామాన్య ప్రజలు వేడుకుంటున్నారు. అధికారులు అన్నదండలతో రేషన్ దందాను ఆపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## సి.పి.ఐ (ఎం-ఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావు గారిపై పెట్టిన ఉపా కేసును వెంటనే ఉప సంహరించుకోవాలి

పేర్ల.నాగయ్య,సి.పి.ఐ(ఎం-ఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి




తిరుమలగిరి **ఏప్రిల్ 8 నిజం న్యూస్:** సీ.పీ.ఐ(ఎం-ఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావు గారిపై ఉపా కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య అన్నారు. ఈరోజు ఆయన తుంగతుర్తి మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ, జాతీయ దర్యాప్తు సంస్థ (చీ×ూా) సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావు గారిపై దేశద్రోహ, ఉపా కేసులు ఉన్నాయని దర్యాప్తు నిమిత్తం ఈనెల 22వ తేదీన విచారణకు హాజరు కావాలని ఈరోజు నోటీసులు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. సిఆర్పిసి లోని సెక్షన్ 160 క్రింద కేసు నమోదు చేశామని అందులో తెలియజేశారు. ఇది కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణిచివేయడం కోసం చేసిన కుట్ర అని ఆయన ఆరోపించారు. ఆర్.ఎస్.ఎస్ అండదండలతోటి మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ, దళితులపై,స్త్రీలపై, మైనారిటీలపై నిరంతరము దాడులను కొనసాగిస్తూ మనువాదాన్ని పెంచి పోషిస్తున్న దుర్మార్గ కేంద్ర ప్రభుత్వం, ప్రశ్నించే గొంతుల నొక్కి వేయడం కోసం అనేక కుట్రలు పన్నుతుందని ఆయన ఆరోపించారు. పీడిత ప్రజా పక్షాన, అణగారిన వర్గాల ప్రయోజనం కోసం నిరంతరం పరితపించే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి కావడమే కామ్రేడ్ పోటు రంగారావు గారు చేసిన దేశద్రోహ నేరమా అని ఆయన ప్రశ్నించారు. జాతీయ దర్యాప్తు సంస్థ ఈ చర్యను వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేసినారు. ఇలాంటి అ ప్రజాస్వామిక చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేసినారు. ఈ కేసులను ఉపసంహరించుకోకపోతే రాబోయే పరిణామాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు

## భక్తి వైభవంతో శ్రీ భాష్యకార్ల ఉత్సవాలు

ఏప్రిల్ 13 నుండి 22 వరకు శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహణ

తిరుపతి, **ఏప్రిల్ 8 నిజం న్యూస్:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జగద్గురు శ్రీ భాష్యకారులు వారి వార్షిక ఉత్సవాలు ఏప్రిల్ 13 నుండి 22వ తేదీ వరకు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఉదయం 7.30 గంటలకు శ్రీ భాష్యకారులవారిని బంగారు తిరుచ్చిపై ఆలయ చిన్నమాడ వీధులలో ఊరేగింపుగా తీసుకువెళ్తారు. సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పెద్దమాడ వీధులలో విశేష ఉత్సవం జరుగుతుంది. ఉదయం ఊరేగింపు అనంతరం ఆలయంలో తిరుమంజనం, సాత్తుమొర, ఆస్థానం కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఏప్రిల్ 21న భోగి తేరు, 22న సాత్తుమొర వేడుకలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తనున్నాయి. అనంతరం ఏప్రిల్ 23న గంధపొడి ఉత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ పవిత్ర ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ భాష్యకారుల వారి కటాక్షాన్ని పొందాలని టీటీడీ కోరుతోంది. టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే జారీ చేయబడినది

## కుప్పెనకుంట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఏప్రిల్ 8 నిజం న్యూస్:** పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, ఎంఆర్ఓ, సర్పంచ్ నారుమళ్ళ వెంకటేశ్వరరావు, సీసీ కిన్నెర వెంకయ్య, ఇంచార్జ్ కర్నాటి జ్యోతి, గద్దె శ్రీనివాసరావు, శీలం వెంకటేశ్వర రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# జాన్వీకపూర్ తొలి సినిమాతోనే రిటైర్మెంట్!



అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్ సినీ ప్రయాణం వెనుక ఉన్న చీకటి కోణాన్ని తాజాగా బయటపెట్టారు. జాన్వీ తొలి చిత్రం 'ధడక్' బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించినా? వ్యక్తిగతంగా తాను తీవ్రమైన మానసిక వేదనను అనుభవించానని ఆమె వెల్లడించింది. ఒక పక్క సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్ జరుగుతుంటే? మరోపక్క తాను డిప్రెషన్ లోకి వెళ్ళిపోయానని చెప్పడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.'ధడక్' సినిమా విడుదల కావడానికి కొన్ని నెలల ముందే ఆమె తల్లి శ్రీదేవి మరణించారు. తల్లి లేని లోటు ఒకవైపు పీడిస్తుంటే? మరోవైపు సినిమా రిజల్ట్ పై ఉన్న ఒత్తిడి ఆమెను ఉక్కిరిబిక్కిరి చేసింది. 'నా పని అయిపోయిందని అందరూ నన్ను అసహ్యించుకుంటున్నారని బలంగా నమ్మాను' అని జాన్వీ ఆనాటి చేదు జ్ఞాపకాలను గుర్తు చేసుకుంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో తనపై వచ్చిన విమర్శలు, నెపోటిజం పై జరిగిన చర్చలు జాన్వీని మానసికంగా దెబ్బతీశాయి. స్టార్ కిడ్ కావడమే ఆమె చేసిన తప్పా? అన్నట్లుగా నెటిజన్లు చేసిన కామెంట్స్ ఆమెను కుంగదీశాయి. జాన్వీకి వచ్చిన అవకాశం కేవలం వారసత్వం వల్లేనని తనలో ప్రతిభ లేదని కొందరు చేసిన విమర్శలు ఆమె ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీశాయి. దీంతో తాను విలువ లేనిదాన్ని గా భావించుకున్నానని ఆవేదన చెందింది. 'ధడక్' 100 కోట్ల వసూళ్లు కూడా ఆమెకు సంతోషాన్ని ఇవ్వలేకపోయాయి. కేవలం నెగటివ్ కామెంట్స్ మాత్రమే తన దృష్టిని ఆకర్షించాయని అందరూ తనను ద్వేషిస్తున్నారనే భ్రమలో ఉండిపోయానని పేర్కొంది. తల్లి నుంచి అందాల్సిన ప్రోత్సాహం లేకపోవడం, ప్రేక్షకుల నుంచి ఆశించిన గుర్తింపు లభించకపోవడం తనను ఒంటరిని చేసాయంది. -ధడక్- హిట్ సినిమా అని తెలుసుకోవడానికి కూడా తనకు చాలా సమయం పట్టిందంది. దేశ సరిహద్దులు దాటి..! ఇప్పుడా క్లిష్ట పరిస్థితుల నుండి జాన్వీ పూర్తిగా కోలుకుంది. విమర్శలను స్వీకరిస్తూనే నటనతో సమాధానం చెప్పాలనే పట్టుదలతో ముందుకు సాగుతుంది. వరుసగా విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. ఇప్పుడు ఆమె కేవలం ఒక స్టార్ కూతురిగానే కాక ప్రతిభా వంతమైన నటిగా నిరూపించుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తోంది. ప్రస్తుతం జాన్వీ కపూర్ పాన్ ఇండియా ప్రాజెక్టు లపై దృష్టి పెట్టింది. హిందీ-తెలుగులో నటిస్తోంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న-పెద్ది- లో నటిస్తోంది. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అలాగే -దేవర2- లోనూ అమ్మడు హీరోయిన్ గా నటిస్తుంది. -పెద్ది- హిట్ అయితే గనుక జాన్వీ ఇమేజ్ రెట్టింపు అవుతుంది.

# ఇండస్ట్రీ లోకి ఎంట్రీ ఇచ్చిన దేవయాని కూతురు. మూవీ డీటెయిల్స్ ఇవే!



టాలీవుడ్ నుంచి కోలీవుడ్ వరకు తనదైన నటనతో మెప్పించిన అలనాటి స్టార్ హీరోయిన్ దేవయాని గుర్తుందిగా! 'సుస్వాగతం' సినిమాతో మనందరి మనసు దోచుకున్న ఈ సీనియర్ నటి, ఇప్పుడు తన వారసురాలిని వెండితెరకు పరిచయం చేసేందుకు సిద్ధమయ్యారు. దేవయాని కుమార్తె ప్రియాంక త్వరలోనే హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తుండటంతో ఇండస్ట్రీలో సరికొత్త ఆశలు చిగురిస్తున్నాయి. తన తల్లి లాగే ప్రియాంక కూడా సుదీర్ఘకాలం ఇండస్ట్రీలో రాణిస్తుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. వెండితెరకు దేవయాని వారసురాలు: ఒకప్పుడు స్టార్ హీరోలందరి సరసన నటించి దాదాపు 100 చిత్రాలకు పైగా పూర్తి చేసిన దేవయాని, ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్‌లో బిజీగా ఉన్నారు. అయితే, ఇప్పుడు ఆమె కంటే ఆమె కుమార్తె ప్రియాంక గురించే సోషల్ మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతోంది. త్యాగరాజన్ దర్శకత్వంలో రూపొందుతున్న 'రంజన్' అనే సినిమాతో ప్రియాంక సినీ అరంగేట్రం చేయబోతున్నారు. ఇది ఒక కోర్టు డ్రామా రీమేక్ అని, ఇందులో ప్రియాంక పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని సమాచారం. ప్రేమ వివాహం.. పారితోషికంలో రికార్డు: దేవయాని వ్యక్తిగత జీవితం కూడా ఒక సినిమా కథలాగే ఉంటుంది. 2001లో దర్శకుడు రాజ్‌కుమార్‌ను ప్రేమించి, ఇంట్లో వారిని ఎదిరించి గుడిలో పెళ్లి చేసుకున్నారు. పెళ్లి తర్వాత సినిమాల్లో అవకాశాలు తగ్గినప్పటికీ, ఆమె ఏమాత్రం తగ్గకుండా బుల్లితెరపై సత్తా చాటారు. ఇక సీరియల్స్‌లో నటిస్తూ అప్పట్లోనే రోజుకు లక్ష రూపాయల పారితోషికం తీసుకున్న నటిగా రికార్డు సృష్టించారు. ఇప్పుడు తన కుమార్తెను కూడా అదే స్థాయి సక్సెస్‌తో చూడాలని ఆమె ఆరాటపడుతున్నారు. 'రంజన్' సినిమాతో గ్రాండ్ ఎంట్రీ: ప్రియాంకను హీరోయిన్‌గా పరిచయం చేస్తున్నట్లు దేవయాని స్వయంగా అధికారికంగా ప్రకటించారు. తన కుమార్తెకు నటనపై మంచి అవగాహన ఉందని, ఖచ్చితంగా ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఇక ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న 'రంజన్' సినిమాపై కోలీవుడ్ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. వారసత్వంగా వచ్చిన నటనను ప్రియాంక వెండితెరపై ఎలా పండిస్తుందో చూడాలని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో దేవయాని బిజీ: కుమార్తె కెరీర్‌ను సెట్ చేస్తూనే దేవయాని తన నటనను కొనసాగిస్తున్నారు. ఇటీవలే విడుదలైన '3దీఎఖ' సినిమాలో హీరో సిద్ధార్థ్‌కు తల్లిగా నటించి మెప్పించారు. ప్రస్తుతం తెలుగులో కూడా ఆమె కొన్ని కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇక యంగ్ హీరోలకు తల్లిగా, అత్తగా కనిపిస్తూ నటిగా తన ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఒకవైపు తల్లి, మరోవైపు కుమార్తె.. ఇలా ఇద్దరూ ఒకేసారి సినిమాల్లో సందడి చేస్తుండటం విశేషం. వారసత్వం అనేది కేవలం ఎంట్రీ వరకే పనికొస్తుంది, కానీ నిలదొక్కుకోవాలంటే ప్రతిభ ఉండాల్సిందే. దేవయాని లాంటి గొప్ప నటి కుమార్తెగా ప్రియాంకకు మంచి ఆరంభం దక్కింది. తన తల్లి బాటలోనే క్రమశిక్షణతో కూడిన నటనను ప్రదర్శిస్తే ప్రియాంక కూడా స్టార్ హీరోయిన్‌గా ఎదగడం ఖాయం. మరి 'రంజన్' మూవీతో ప్రియాంక ఏ రేంజ్ సక్సెస్ అందుకుంటుందో వేచి చూడాలి. ప్రియాంకకు ఆల్ ది బెస్ట్ చెబుదాం!



# రాజకీయాల్లోకి త్రిష.. సినిమాలకు గుడ్ బై!

దక్షిణాది చిత్ర పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా అగ్ర కథానాయికగా వెలుగు వెలుగుతున్న త్రిష కృష్ణన్.. తన సుదీర్ఘ సినీ ప్రస్థానానికి ముగింపు పలకబోతున్నారనే వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిగ్గా మారింది. ప్రస్తుతం నటిస్తున్న ప్రాజెక్టులు తప్ప... కొత్తగా మరే ఇతర సినిమాలకు సంతకం చేయకపోవడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి సరసన నటిస్తున్న -విశ్వంభర- చిత్రం తరిష కెరీర్ చివరి సినిమా కానుందని గుసగుస వినిపిస్తోంది. ప్రముఖ నటుడు, సీనియర్ జర్నలిస్ట్ చిత్ర లక్ష్మణన్ తన -టూరింగ్ టాకీస్- ఛానెల్‌లో త్రిష రిటైర్మెంట్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. త్రిష ఇకపై సినిమాలు చేయకూడదని నిర్ణయించుకున్నట్లు పలువురు నిర్మాతలు తనకు సమాచారం అందించారని ఆయన వెల్లడించారు. ఇప్పటికే తమిళ సూపర్ స్టార్ విజయ్ తన రాజకీయ పార్టీ -టీవీకే- కోసం సినిమాలకు స్వస్తి పలుకుతున్నట్లు ప్రకటించగా.. త్రిష కూడా ఆయన బాటలోనే పయనిస్తూ రాజకీయ రంగానికి లేదా వ్యక్తిగత జీవితానికో పరిమితం కానున్నారని సమాచారం. గత కొంతకాలంగా విజయ్ - త్రిష మధ్య ఉన్న సంబంధంపై సామాజిక మాధ్యమాల్లో రకరకాల వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ లివ్-ఇన్ రిలేషన్‌లో ఉన్నారని.. అందుకే విజయ్ భార్య సంగీత విడాకులకు దరఖాస్తు చేసుకున్నారని వస్తున్న వదంతులు ఈ రిటైర్మెంట్ వార్తలకు మరింత ఆజ్యం పోస్తున్నాయి. ఇటీవల ఒక వివాహ వేడుకకు ఈ జంట ఒకే రకమైన రంగు దుస్తులు ధరించి హాజరు కావడం.. అక్కడి నుంచి కలిసి వెళ్లిపోవడం మీడియా కంట పడటంతో ఈ అనుమానాలు మరింత బలపడ్డాయి. అయితే దీనిపై మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు త్రిష నిరాకరించారు. మంజూ వారియర్‌కు షాకింగ్ ఇన్సిడెంట్ త్రిష ఇటీవల ఇన్‌స్టాలో షేర్ చేసిన ఒక నిగూఢమైన పోస్ట్ కూడా ఈ చర్చలకు తోడైంది. --ప్రేమ లేకపోతే దేనికీ అర్థం ఉండదు-- అంటూ త్రిష పెట్టిన పోస్ట్.. తన జీవితంలో పెను మార్పులకు సంకేతమని నెటిజన్లు విశ్లేషిస్తున్నారు. నటన నుంచి త్రిష తప్పుకోవడానికి అసలు కారణం విజయ్‌తో వివాహమా లేక అతడు స్థాపించిన రాజకీయ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించడమా? అనేది ఇంకా మిస్టరీగానే ఉంది. ఏది ఏమైనా త్రిష మౌనం అభిమానుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం త్రిష నటించిన -కరుప్పు- (తెలుగులో వీరభద్రుడు) విడుదలకు సిద్ధంగా ఉంది. సామాజిక అంశాల నేపథ్యంలో ఫాంటసీ కథాంశంతో రూపొందిన ఈ చిత్రంలో ఒక పవర్ ఫుల్ పాత్రలో మెరవనున్నారు. ఒకవేళ -విశ్వంభర-, -కరుప్పు- చిత్రాలే త్రిష చివరి సినిమాలు అయితే.. దక్షిణాది వెండితెర ఒక అద్భుతమైన నటిని కోల్పోయినట్లేనని సినీ ప్రియులు భావిస్తున్నారు. ఈ వార్తలపై త్రిష నుంచి అధికారిక స్పష్టత వస్తే తప్ప ఈ పుకార్లకు తెరపడేలా లేదు.

# భర్తతో మాట్లాడిన వెంటనే విషాదం: నటి సుభాషిణి మృతి కేసు మిస్టరీ!



చెన్నైలో జరిగిన ఒక విషాద ఘటన సినీ పరిశ్రమను దిగ్భ్రాంతికి గురిచేసింది. శ్రీలంకకు చెందిన బుల్లితెర నటి సుభాషిణి (36), చెన్నైలోని తన అపార్ట్‌మెంట్‌లో ఆత్మహత్య చేసుకున్నారు. భర్తతో వీడియో కాల్‌లో మాట్లాడుతుండగానే ఈ అఘాయిత్యానికి పాల్పడటం అందరినీ కలిచివేస్తోంది. గృహ సంబంధిత గొడవల వల్ల తలెత్తిన వివాదమే ఈ కఠిన నిర్ణయానికి కారణమని తెలుస్తోంది. అసలు ఆ రాత్రి ఏం జరిగింది? పోలీస్ దర్యాప్తులో తేలిన విషయాలేంటో ఇప్పుడు చూద్దాం.. వీడియో కాల్‌లో ఉండగానే ఘోరం: శ్రీలంకకు చెందిన సుభాషిణి (శశిబాల) చెన్నైలో ఉంటూ టీవీ సీరియల్స్, సినిమాల్లో సహాయ నటిగా పనిచేస్తున్నారు. ఆదివారం రాత్రి ఆమె తన భర్త బిపిన్ చంద్రన్‌తో వీడియో కాల్‌లో మాట్లాడుతుండగా ఇద్దరి మధ్య తీవ్రమైన వాగ్వాదం జరిగింది. ఆ కోపంలోనే ఆమె అపార్ట్‌మెంట్‌లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకున్నారు. కళ్లముందే భార్య ప్రాణాలు తీసుకోవడం చూసిన భర్త వెంటనే సెక్యూరిటీని అప్రమత్తం చేసినప్పటికీ, అప్పటికే జరగకూడని నష్టం జరిగిపోయింది. నెల రోజుల క్రితమే చెన్నైకి రాక: సుభాషిణికి గతేడాది ఏప్రిల్‌లోనే వివాహం జరిగింది. వారు బెంగళూరులో నివసిస్తుండగా, షూటింగ్ షెడ్యూల్స్ కోసం ఆమె మార్చి 3న చెన్నైకి వచ్చి అయ్యప్పన్‌తాంగల్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో అద్దెకు ఉంటున్నారు. అంతా సజావుగా సాగుతుందనుకున్న సమయంలో, కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఆమె ఇలా ప్రాణాలు కోల్పోవడం మిస్టరీగా మారింది. సమాచారం అందుకున్న పోరూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆర్డీఓ విచారణకు ఆదేశం: వివాహం జరిగిన రెండు ఏళ్ల లోపే ఈ ఘటన జరగడంతో నిబంధనల ప్రకారం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ విచారణకు పోలీసులు ఆదేశించారు. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు.ఇక ఒక నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంటున్న సమయంలో సుభాషిణి ఇలా అర్థాంతరంగా తనువు చాలించడం తోటి కళాకారులను విషాదంలో ముంచెత్తింది. ఆవేశంలో నిర్ణయాలు వద్దు: చిన్న చిన్న గృహ వివాదాలు లేదా మనస్పర్థలు వచ్చినప్పుడు ఆవేశంలో ప్రాణాలు తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదు. నేటి కాలంలో ఒత్తిడి, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి కోసం ఎన్నో హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్య హెల్ప్‌లైన్ (104) బాధితులకు అండగా ఉండి ధైర్యాన్ని నింపుతున్నాయి. ఎప్పుడైనా మనసు బాగోలేనప్పుడు తోటి వారితో పంచుకోవడం ఉత్తమం.



# హాట్ లుక్స్‌తో హల్‌చల్ చేస్తున్న కేతిక శర్మ





ఢిల్లీ భామ కేతిక శర్మ తన మత్తెక్కించే చూపులు, హాట్ ఫోజులతో టాలీవుడ్‌లో సెన్సేషన్‌గా మారింది. 'రొమాంటిక్' సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ, సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉంటూ కుర్రకారు గుండెల్లో మంటలు పుట్టిస్తోంది. మోడ్రన్ డ్రెస్సుల్లో తన గ్లామరస్ అందాలను ప్రదర్శిస్తూ, గ్లామర్ క్వీన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా ఆమె షేర్ చేసిన హాట్ ఫొటోషూట్ నెట్టింట విపరీతంగా వైరల్ అవుతూ ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తోంది. ఆ వివరాలు చూద్దాం.. సోషల్ మీడియా స్టార్‌గా ప్రస్థానం: సినిమాల్లోకి రాకముందే కేతిక శర్మ సోషల్ మీడియాలో ఒక పెద్ద సెలబ్రిటీ. ముఖ్యంగా డబ్‌స్మాష్ వీడియోల ద్వారా ఆమెకు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. పాపులర్ పాటలకు, డైలాగులకు ఆమె ఇచ్చే క్యూట్ మరియు బోల్డ్ ఎక్స్‌ప్రెషన్స్ చూసి లక్షలాది మంది ఆమెకు ఫాలోవర్లుగా మారిపోయారు. ఇక ఈ డిజిటల్ పాపులారిటీయే ఆమెను సినిమా రంగం వైపు నడిపించింది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లోపెట్టిన ఫొటోస్ కు ఫిదా అవుతున్నారు ఫ్యాన్స్. ఆమె ఏ ఫొటో పెట్టినా క్షణాల్లో లక్షల వ్యూస్, కామెంట్లతో ట్రెండింగ్‌లో ఉంటోంది. అపర్ణా సేన్ సంచలన వ్యాఖ్యలు మత్తెక్కించే చూపుల మాయ: కేతిక శర్మ అందం గురించి చెప్పాలంటే ఆమె పదునైన చూపులే హైలైట్. ఫొటోషూట్‌లలో ఆమె ఇచ్చే హాట్ పోజులు, తన సొగసులతో కుర్రాళ్ల కలల రాణిగా మారిపోయింది. ఇక అందాల ప్రదర్శనలో ఏమాత్రం వెనకాడని ఈ భామ, పదునైన నటనతో పాటు కట్టిపడేసే స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తోంది. అందుకే టాలీవుడ్‌లో గ్లామర్ రోల్స్ అనగానే దర్శక నిర్మాతల దృష్టి కేతికపై పడుతోంది. బాక్సాఫీస్ వద్ద మిశ్రమ ఫలితాలు: కేతిక శర్మ గత ఏడాది నితిన్ సరసన 'రాబిన్ హుడ్' చిత్రంలో నటించింది. భారీ అంచనాలతో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. అయితే అదే ఏడాది ఆమె సింగిల్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇక సినిమా ఫలితాలతో సంబంధం లేకుండా తన గ్లామర్ మరియు నటనతో కేతిక మాత్రం మార్కులు కొట్టేస్తోంది. కెరీర్ ఆరంభంలోనే ఇలాంటి హెచ్చుతగ్గులు ఎదురైనా, తన ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోంది. దేశ సరిహద్దులు దాటి..! భవిష్యత్తు ప్రాజెక్టులపై ఆశలు: ప్రస్తుతం కేతిక శర్మ మరిన్ని క్రేజీ ప్రాజెక్టులకు సంతకం చేస్తున్నట్లు తెలుస్తోంది. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలు చేయాలని ఈ బ్యూటీ ఆశిస్తోంది. సోషల్ మీడియాలో తన క్రేజ్ ఏమాత్రం తగ్గకుండా చూసుకుంటూనే, వెండితెరపై పెద్ద హిట్లు కొట్టాలని ప్లాన్ చేస్తోంది. ఇక అందం, అభినయం రెండూ ఉన్న ఈ ఢిల్లీ భామ రాబోయే రోజుల్లో టాలీవుడ్‌లో మరిన్ని రికార్డులు సృష్టించే అవకాశం ఉంది. కేతిక శర్మ అంటే కేవలం గ్లామర్ డాల్ మాత్రమే కాదు, తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటి. సోషల్ మీడియా నుండి వెండితెర వరకు ఆమె ప్రయాణం ఎంతో మందికి ఇన్స్పిరేషన్‌గా నిలుస్తోంది. ఇక బాక్సాఫీస్ హిట్లు అటుంచితే, కుర్రకారు మనసు గెలవడంలో మాత్రం కేతిక ఎప్పుడూ ముందే ఉంటుంది. మరి ఈ హాట్ బ్యూటీ భవిష్యత్తులో ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో వేచి చూడాలి.